కూకట్‌పల్లిలో రేపు ఎంగిలిపూల బతుకమ్మ

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తొలి బతుకమ్మ (ఎంగిలిపూల బతుకమ్మ) కూకట్‌పల్లిలో అమావాస్యకు ఒక్కరోజు ముందుగానే ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోనే అతి పెద్ద పండగైన బతుకమ్మ, దసరా వేడుకలను కూకట్‌పల్లిలో వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని ఈ నెల 20న అంజనేయస్వామి దేవాలయం వద్ద, 29న సద్దుల బతుకమ్మ వేడుకలు రంగదాముని చెరువు వద్ద నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అక్టోబరు 2 సీతారామాలయంలో సాయంత్రం జమ్మిపూజ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్

బాలానగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. గురువారం నియోజకవర్గానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన కార్యాలయంలో అందజేశారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్యం పొందాలని రమేశ్ సూచించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, నవాబ్, బాకీ, నర్సింగ్‌రావు, మధు, నయీమ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగ ఈ నెల 21న ప్రారంభమవుతుందని, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. గురువారం ఉదయం డివిజన్ పరిధి భగత్‌సింగ్ పార్కులో బీఆర్ఎస్ మహిళా నేతలతో సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు భిక్షపతి, జ్యోతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్‌లోని ద్వారకామయి జేపీఆర్ కాలనీలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్‌లో ఏమైనా సమస్యలుంటే తనకు సమాచారం అందించాలని కార్పొరేటర్ సూచించారు. త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యం

● కార్పొరేటర్ మహేందర్



స్వస్త్‌నారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో స్వస్త్ నారి, స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దంత, గైనిక్ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్య, బీజేపీ నాయకులు మల్లేశ్, ఐలయ్య, కిషోర్, సతీష్‌చారి, శోభరాజన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరినగర్‌లో పర్యటించిన విద్యుత్ అధికారులు



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న అశోక్, సునీల్‌కుమార్ యాదవ్

కేపీహెచ్‌కాలనీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ అధికారులు సమస్యలను తెలుసుకునేందుకు గురువారం శ్రీహరినగర్‌లో బస్తీబాట నిర్వహించారు. ఏడీఈ మాణిక్యాలు, ఏఈ భీమాలింగప్ప క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలనడిగి తెలుసుకున్నారు. ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమండ్ల అశోక్, ప్రధానకార్యదర్శి జిట్టా సునీల్ కుమార్ యాదవ్ అక్కడ నెలకొన్న సమస్యలను వివరించారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, లైన్ల మార్పు చేయాలని కోరారు. త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని ఏడీఈ, ఏఈ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జైరాజ్, అశోక్, నరేంద్ర, సంతోష్, కృష్ణ, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన

భారీ వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం

రోడ్లన్నీ జలమయం



భారీ వర్షంతో జలమయంగా మారిన బాలానగర్ ప్రధాన రహదారి

బాలానగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లో సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం నుంచి వర్షం దంచికొడుతుండడంతో రోడ్లన్నీ పూర్తిగా జలమయంగా మారాయి. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా, ప్రశాంత్‌నగర్, బాలానగర్ ఫ్లైఓవర్ వద్ద రోడ్లపై నీరు నిలిచి పోవడంతో వాహనదారులు పాదచారులు ఇబ్బందులు పడ్డారు.

కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి) : వర్షానికి గురువారం సాయంత్రం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కార్యాలయాలు, కళాశాలల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం ప్రారంభమై గంట పాటు కురిసింది. దీంతో గొడుగులు పట్టుకొని బస్టాపులకు చేరుకోవడం కన్పించింది. కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి కేపీహెచ్‌బీ వైపు, హైటెక్‌సిటీ నుంచి జేఎన్‌టీయూ వైపు రాజీవ్ గాంధీ ఫ్లైఓవర్, మాదాపూర్ నుంచి మూసాపేట్ వెళ్లే వాహన దారులతో కైత్లాపూర్ రోడ్డులో వాహనాల వేగం తగ్గింది. దీంతో వర్షంలో తడుస్తూనే గమ్యస్థానాలకు చేరుకోవడం కనిపించింది.



కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి మెట్రో స్టేషన్ వైపు ట్రాఫిక్



కూకట్‌పల్లిలో గొడుగులతో విద్యార్థులు, ఉద్యోగులు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి: కార్పొరేటర్



అధికారులతో కలిసి ప్రగతినగర్ వెళ్లే రహదారిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్ కాలనీ నుంచి ప్రగతినగర్ వెళ్లే ప్రధాన రోడ్ నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు, కాలనీ వాసులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన గురువారం ట్రాఫిక్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి కార్పొరేటర్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రగతినగర్ మెయిన్‌రోడ్‌లో ఎలక్ట్రికల్ పోల్స్, ప్రైవేట్ ఇంటర్‌నెట్ పోల్స్, ఎండిపోయిన చెట్లతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి పరిశీలిస్తున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యపై అధికారులతో చర్చించి వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో భాగ్యనగర్ ఎలక్ట్రికల్ ఏఈ దయానంద్, ట్రాఫిక్ ఏఎస్ఐ ప్రభాకర్, జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్ లైన్‌మన్ సుధాకర్, హార్టికల్చర్ విభాగం దాసు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మల్లన్న దయతో అందరూ బాగుండాలి

● కార్పొరేటర్ నర్సింహ యాదవ్



శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మల్లికార్జున స్వామి దయతో అందరూ బాగుండాలని ప్రార్థించినట్లు ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తెలిపారు. గురువారం తన అనుచరులతో కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామిని ఆయన దర్శించుకున్నారు. ప్రతి అమావాస్యకు ముందు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ చెప్పారు. ఆయన వెంట మోహన్‌శర్మ, యాదగిరి, మోహన్, మహేష్ తదితరులు ఉన్నారు.

వివేకానందనగర్‌లో స్వచ్ఛభారత్



పారిశుధ్య కార్మికులు, పార్టీ నాయకులతో కలిసి రోడ్డు శుభ్రం చేస్తున్న డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంశీరెడ్డి

హైదర్‌నగర్, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్‌లో గురువారం డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ వంశీరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, శానిటేషన్ సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, నాయకులు రాజు, వేణు, మనోజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్వాడీ హఠావోకు వ్యతిరేకం: మైనంపల్లి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మార్వాడీ హఠావో నినాదానికి తాను వ్యతిరేకమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ ఆల్‌మైనస్ విల్లాలోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మనమంతా భారతీయులం. దేశంలోని ప్రజలందరూ ఏ రాష్ట్రంలోనైనా బతకవచ్చ'ని ఆయన అన్నారు. విదేశాల్లో భారతీయులు చాలా ఉండి ఉన్నారని, ఎన్నో ఉన్నత పదవులు నిర్వహిస్తున్న వారూ ఉన్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మినీ ఇండియా అని, వివిధ రాష్ట్రాలకు చెందిన వారంతా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారని అన్నారు. కులాలు, మతాల వారిగా విడిపోతే నష్టపోయేది దేశ ప్రజలేనని అన్నారు. అందరం కలిసి సమైక్యంగా ఉందామని పిలుపునిచ్చారు. విదేశాల్లో ఉన్న భారతీయులను ఆ దేశపు వారు వెళ్లగొడితే ఏంటి పరిస్థితి అని ఆయన ప్రశ్నించారు.

40వేల లీటర్ల నీరు రోడ్డు పాలు



నీటిని రోడ్డుపై వదిలేస్తున్న ట్యాంకర్ డ్రైవర్

కేపీహెచ్‌కాలనీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ నుంచి మాదాపూర్ వెళ్తున్న వాటర్ ట్యాంకర్ బెల్ట్ తెగింది. దీంతో ఒక్కసారిగా నాలుగో ఫేజ్‌లో రోడ్డుపై నీటి ట్యాంకర్ ఆగిపోయింది. దీంతో నీటిని అన్‌లోడ్ చేస్తే అక్కడ్నుంచి కదిలించగలుగుతామని మెకానిక్ చెప్పడంతో డ్రైవర్ 14 టైర్ల నీటి ట్యాంకర్ నుంచి 40వేల లీటర్ల నీటిని రోడ్డుపై వదిలేశాడు. దీంతో సుమారు గంట పాటు రోడ్డుపై నీరు పారడం, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

పీజీ విద్యార్థి అదృశ్యం



అదృశ్యమైన లోకేష్

హైదర్‌నగర్, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): పీజీ చదువుతున్న విద్యార్థి హాస్టల్ నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీ స్స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లోకేష్ జేఎన్‌టీయూలో పీజీ చదువుతూ హాస్టల్‌లో ఉంటూ స్థానికంగా ఉన్న హాస్టల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. కాగా తన సోదరుడికి వాట్సాప్ ద్వారా తాను ఆన్‌లైన్ బెట్టింగ్‌లో చాలా డబ్బులు కోల్పోయానని, చాలామందికి అప్పు లు ఉన్నట్లు సందేశం పంపాడు. తాను జీవితాన్ని ముగించాలని నిర్ణయిం చుకున్నాని, అందుకు ధైర్యం సరిపోవడం లేదని అందులో తెలిపాడు. దీంతో సోదరుడు ఫోన్ చేసినా లోకేష్ స్పందించక పోవడంతో జెన్‌టీయూలో విచారించగా ఈనెల 12న హాస్టల్‌నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. దీంతో కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

లులు మాల్‌లో దాండియా సంబరాలు

కేపీహెచ్‌కాలనీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : లులు మాల్‌లో ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 20వ నుంచి అక్టోబరు 20వ తేదీ వరకు పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ, దాండియా పోటీలు నిర్వహిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్ తెలిపారు. అలాగే మాల్‌లో కనీసం రూ.2999 కొనుగోలు చేసిన కస్టమర్లకు ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకోవచ్చన్నారు. టొయోటా గ్లాంజా కార్లు, హార్లీ డేవిడ్ సన్ బైక్‌లు, రివర్ ఇండీ ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఐఫోన్ 14, స్మార్ట్ టీవీలు, లక్ష విలువైన స్వా డైమండ్ ఓచర్లు గెలుచుకోవచ్చన్నారు. మాల్‌లో జరిగే సంబరాలను వీక్షించేందుకు ఫ్రీ ఎంట్రీ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 40, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజీ 18, బీన్స్ 45, క్యారెట్ 37, గోబి పువ్వు 25, దొండకాయ 35, చిక్కుడు కాయ 50, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 31, క్యాప్సికం 47, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 115, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

గుడిలో కిరీటం కాజేసిన దొంగ దొరికిండు

అల్లాపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ తులసి నగర్ కనకదుర్గ పోచమ్మ సమేత ఆంజనేయ స్వామి ఆలయంలో గత వారం స్వామివారి వెండి కిరీటం, శఠగోపురాల చోరీ జరిగిన విషయం విదితమే. దొంగతనం చేసిన వ్యక్తిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అతని దగ్గర నుంచి రూ.50,000 విలువ గల ఆభరణాలు రికవర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఏసీపీ ఈ. రవికిరణ్ రెడ్డి చేసిన ఓ ప్రకటనలో అల్లాపూర్ పీఎస్ పరిధిలోని ఈ నెల 11న జరిగిన దొంగతనం తాలూకు దొంగను అదుపులోకి తీసుకున్నామని, ఆంధ్ర ప్రదేశ్ రాజమండ్రికి చెందిన పాత నేరస్తుడైన గంట వీరభద్ర రావు అలియాస్ భద్రంకు దొంగతనాలు చేసే అలవాటుందని, రాత్రి వేళల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఆలయాల్లోకి ప్రవేశించి తాళం పగులగొట్టి విలువైన వస్తువులు దొంగిలిస్తుంటాడని అధికారి తెలిపారు. ఆయా వస్తువులను విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తాడని, చివరి సారిగా రాజమండ్రిలో బైక్ దొంగతనం కేసులో జైలుకెళ్లి బెయిలుపై బయటకొచ్చినట్టు తెలిపారు. ముందు అనుకున్న విధంగా ఆగస్టులో అల్లాపూర్‌లోని బంధువుల ఇంటికొచ్చి, తులసి నగర్ గుడిలోకి ప్రవేశించి వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో తాళం పగులగొట్టాడని, ఆలయంలోని వెండి వస్తువులు అపహరించాడని ఏసీపీ తెలిపారు. వారం రోజుల్లో కేసును ఛేదించిన ఏసీపీ రవి కిరణ్, సీఐ వెంకట రెడ్డి, సిబ్బందికి పై అధికారులు అభినందనలు తెలిపారు.

'బతుకమ్మ'కు ఏర్పాట్లు

- కూకట్‌పల్లిలో అమావాస్య ముందురోజే పండుగ ప్రారంభం
- రేపట్నుంచి వేడుకలు, 29న సద్దుల బతుకమ్మ
- రంగధాముని చెరువు కట్టపై ప్రత్యేక ఏర్పాట్లు



కూకట్‌పల్లిలో బతుకమ్మలు ఆడుతున్న మహిళలు (ఫైల్)

కూకట్‌పల్లి, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి 9 రోజులపాటు మహిళలంతా ఒకచోటచేరి ఆడిపాడే బతుకమ్మ పండగకు తెలంగాణ ప్రజలు ఎంతో ప్రాధాన్యమిస్తారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి ఆచారాలు సంప్రదాయాలకు నిలువుటద్దం. బతుకమ్మను ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్క మాదిరిగా నిర్వహిస్తారు. ఉమ్మడిరాష్ట్రంలో ఉన్నప్పుడు కూడా బతుకమ్మ పండగలో అత్యధికంగా పాల్గొనేవారిలో వరంగల్ జిల్లా ప్రజలు ముందుండగా, రెండవస్థానంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు నిలిచేవారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కూడా బతుకమ్మ సంబరాలు పలు కాలనీలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. సద్దుల బతుకమ్మకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామాలలో ప్రతిరోజు బతుకమ్మలు ఆడటం ఆనవాయితీ. ఇక్కడ అంత సమయం లేకపోవడంతో బతుకమ్మ ప్రారంభమైన రోజు చివరిరోజు మాత్రం సంబురాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కొన్ని కాలనీలలో మాత్రం వీలు దొరికినప్పుడల్లా బతుకమ్మ ఆటలు, దాండియా ఆడుకుంటున్నారు. ఆటలాడిన అనంతరం దగ్గరలోని చెరువులలో, కుంటలలో, లేదా బతుకమ్మ ఆడిన ప్రదేశంలోనే నీళ్ల తొట్టిలు తయారు చేసిన వాటిలో నీటితో నింపి అందులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్నారు.



రంగధాముని చెరువువద్ద చదును చేస్తున్న దృశ్యం

కూకట్‌పల్లిలో ఒక రోజు ముందే..

కూకట్‌పల్లి బతుకమ్మ సంబరాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. రాష్ట్రం అంతటా పెత్తర అమావాస్య రోజున బతుకమ్మ సంబరాలు ప్రారంభమౌతాయి. అదే రోజు తెలంగాణలో పెద్దలకు బియ్యం ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. 2025, సెప్టెంబరు 21న అమావాస్య వస్తుండటంతో కూకట్‌పల్లిలో సెప్టెంబరు 20నే వేడుకలు ప్రారంభమౌతున్నాయి. కూకట్‌పల్లి హనుమాన్ దేవాలయం వద్ద సంబరాలు నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. హనుమాన్ దేవాలయం వద్ద మహిళలు బతుకమ్మ ఆడిన అనంతరం రంగధాముని చెరువులో నిమజ్జనం చేస్తారు. ఈనెల 20 నుంచి 29 వరకు బతుకమ్మ వేడుకలు కొనసాగుతాయి.

పల్లెబాట పట్టిన పట్నం వాసులు

దసరా సందర్భంగా పాఠశాలలకు ఈనెల 20నుండి సెలవులు ఇవ్వడంతోనే చాలామంది నగరవాసులు తమ ఊళ్లకు వెళ్లడం ప్రారంభించారు. గ్రామాల్లో పండగ సందడి ఇప్పటికే మొదలైంది. నగరవాసులు కూడా అక్కడ బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. తెలంగాణలోని చాలా జిల్లాలలో అలైబలై ఆటకు చాల ప్రాధాన్యత ఉంది.

ఎమ్మెల్యే మాధవరం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ

కూకట్‌పల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో కొనసాగుతాయని బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. రంగాధాముని చెరువుకట్టపై బతుకమ్మలు ఆడేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వేలాది మంది మహిళలు, కూకట్‌పల్లివాసులు హాజరుకానున్నారు. బతుకమ్మలను పూజించిన అనంతరం మహిళల ఆటపాటలు కొనసాగుతాయి. మహిళలకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తారు. బతుకమ్మలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, నాట్య ప్రదర్శనలు కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

2న విజయదశమి వేడుకలు

ఈనెల 29 సద్దుల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం అక్టోబరు 2 కూకట్‌పల్లిలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో సాయంత్రం 5.30గంటలకు విజయదశమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.



అయోధ్యనగర్ పాఠశాలలోని పరిసరాలను శుభ్రం చేస్తున్న బీజేపీ నేతలు

పరిసరాల శుభ్రత పాటించాలి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని స్వచ్ఛ భారత్ అభియాన్ నియోజకవర్గ కో కన్వీనర్ వేముల రమేశ్ సూచించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం జీడిమెట్ల డివిజన్‌లోని అయోధ్యనగర్ ప్రభుత్వ పాఠశాలలోని పరిసరాలను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డితో కలిసి ఆయన శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రాజు, దుర్గయ్య, ప్రతాప్, అంజయ్య, వీరేశం, సతీష్, పాపయ్య, శ్రావణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎంసీ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ బాచుపల్లి నేతలు

'పార్కు స్థలాన్ని కాపాడండి'

నిజాంపేట్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్-3లో పార్కు స్థలాన్ని కాపాడాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఎన్‌ఎంసీ మేనేజర్ జయరామ్‌కు ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ కాలనీ ఫేజ్-3లో కబ్జా అవుతున్న పార్కు స్థలాన్ని కాపాడి, అందులో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

గాజులరామారం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని బాలయ్యనగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సత్యసాయి సేవా సమితి జీడిమెట్ల వారి ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి అవసరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు జయప్రకాష్, నాగేశ్వరరావు, రాములు, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, టీచర్లు హరితారెడ్డి, జయలక్ష్మి, కాలనీ వాసులు పార్వతి, సునీల్‌కుమార్‌వర్మ, చిన్నా, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

బాలానగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్‌లోని ద్వారకామయి జేపీఆర్ కాలనీలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్‌లో ఏమైనా సమస్యలుంటే తనకు సమాచారం అందించాలని కార్పొరేటర్ సూచించారు. త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్వస్త్‌నారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేందర్

మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యం

● కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో స్వస్త్ నారి, స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దంత, గైనిక్ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్య, బీజేపీ నాయకులు మల్లేశ్, ఐలయ్య, కిషోర్, సతీష్‌చారి, శోభరాజన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరినగర్‌లో పర్యటించిన విద్యుత్ అధికారులు



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న అశోక్, సునీల్‌కుమార్ యాదవ్

కేపీహెచ్‌కాలనీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారులు సమస్యలను తెలుసుకునేందుకు గురువారం శ్రీహరినగర్‌లో బస్తీబాట నిర్వహించారు. ఏడీఈ మాణిక్యాలు, ఏఈ భీమాలింగప్ప క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలనడిగి తెలుసుకున్నారు. ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమండ్ల అశోక్, ప్రధానకార్యదర్శి జిట్టా సునీల్ కుమార్ యాదవ్ అక్కడ నెలకొన్న సమస్యలను వివరించారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, లైన్ల మార్పు చేయాలని కోరారు. త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని ఏడీఈ, ఏఈ వారికి హామీ ఇచ్చారు. జైరాజ్, అశోక్, నరేంద్ర, సంతోష్, కృష్ణ, బాలరాజ్ పాల్గొన్నారు.



మహాదేవపురంలో రోడ్డుపై నిలిచిన వాహనాలు



కుత్బుల్లాపూర్ - సుచిత్ర రహదారిలో ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి



జయభేరి పార్కు చౌరస్తాలో నిలిచిన వర్షపు నీరు



గుంతలమయంగా మారిన ఫుడేన్షల్ కాలనీ రోడ్డు

ఉదయం ఎండ.. సాయంత్రం వాన

● కుత్బుల్లాపూర్‌లో భారీ వర్షం

● రోడ్లపై నిలిచిన నీరు

● ఇబ్బందులు పడిన ప్రజలు

గాజులరామారం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ ఉండగా.. సాయంత్రం ఉన్నట్టుండి వాతావరణం ఒక్కసారిగా మారింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇంటికి వచ్చే సమయంలో కురిసిన వర్షానికి అందరూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో రోడ్లపై గుంతలు ఏర్పడి, నీళ్లు నిలిచాయి. మరికొన్ని ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలోని అపర్ణ ఫామ్‌గ్రో, శ్రీనివాసనగర్, జయభేరి, జీడిమెట్ల, గాజులరామారం, మహాదేవపురం, కైసర్‌నగర్, చింతల్, శ్రీనివాసనగర్, సూరారం ప్రాంతాల్లో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. మల్లంపేట, బాచుపల్లికి వెళ్లే రహదారిలో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో వాహనదారులు రెండు గంటల పాటు రోడ్డుపైనే నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.



షాపూర్‌నగర్ చౌరస్తాలో నిలిచిపోయిన వాహనాలు



బహదూర్‌పల్లి రోడ్డులో వర్షం కారణంగా నిలిచిన వాహనాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీనివాస్ తెలిపారు. నిత్యం కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీరు, ట్రాఫిక్ జామ్ కాకుండా వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు ఎప్పటికప్పుడు సిబ్బంది చర్యలు చేపడుతున్నారు. సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి ముందు జరుగుతున్న డ్రైనేజీ నాలా పనుల వద్ద ప్రమాదాలు జరగకుండా బారికేడ్లను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తున్నారు.



చెరువును తలపిస్తున్న రహదారి



ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న సీఐ శ్రీనివాస్



మహానగర్‌లో రోడ్లపై నిలిచిన వర్షపు నీరు



రంగారెడ్డినగర్‌లో రహదారిపై నిలిచిన నీరు



కుత్బుల్లాపూర్ వెంకన్న హిల్స్‌లో వరద నీటిలో నడుచుకుంటూ వెళ్తున్న మహిళలు

సీఎంఆర్‌ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీ ఈటల రాజేందర్

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సీఎంఆర్‌ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. కొంపల్లికి చెందిన ప్రేమావతికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు గురువారం తన కార్యాలయంలో ఎంపీ రాజేందర్ అందజేశారు. కొంపల్లి పురపాలక సంఘంలోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన ప్రేమావతికి సంవత్సరం క్రితం మెదడులో రక్తం గడ్డ కట్టింది. అప్పటి నుంచి ఆమె ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుంది. క్షత్రియ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీరాజ్ రూ.15 వేలను ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే, ఈ విషయాన్ని ఎంపీ రాజేందర్‌కు తెలిపారు. స్పందించిన ఆయన సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన వారు సీఎంఆర్‌ఎఫ్ కోసం ఎంపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ రాజేందర్‌కు ప్రేమావతి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాధూరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కుకు అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మార్వాడీ హఠావోకు వ్యతిరేకం: మైనంపల్లి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మార్వాడీ హఠావో నినాదానికి తాను వ్యతిరేకమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ ఆల్‌మైనస్ విల్లాలోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మనమంతా భారతీయులం. దేశంలోని ప్రజలందరూ ఏ రాష్ట్రంలోనైనా బతకవచ్చ'ని ఆయన అన్నారు. విదేశాల్లో భారతీయులు చాలా ఉంది ఉన్నారని, ఎన్నో ఉన్నత పదవులు నిర్వహిస్తున్న వారూ ఉన్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మినీ ఇండియా అని, వివిధ రాష్ట్రాలకు చెందిన వారంతా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారని అన్నారు. కులాలు, మతాల వారిగా విడిపోతే నష్టపోయేది దేశ ప్రజలేనని అన్నారు. అందరం కలిసి సమైక్యంగా ఉందామని పిలుపునిచ్చారు. విదేశాల్లో ఉన్న భారతీయులను ఆ దేశపు వారు వెళ్లగొడితే ఏంటి పరిస్థితి అని ఆయన ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ అన్నదమ్ముల్లా విడిపోయామని, ప్రస్తుతం రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని మైనంపల్లి అన్నారు. సమావేశంలో దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ నరేందర్, కాంగ్రెస్ నాయకులు, మార్వాడీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి: కార్పొరేటర్

హైదర్‌నగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్ కాలనీ నుంచి ప్రగతినగర్ వెళ్లే ప్రధాన రోడ్ నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు, కాలనీ వాసులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన గురువారం ట్రాఫిక్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి కార్పొరేటర్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రగతినగర్ మెయిన్‌రోడ్‌లో ఎలక్ట్రికల్ పోల్స్, ప్రైవేట్ ఇంటర్‌నెట్ పోల్స్, ఎండిపోయిన చెట్లతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి పరిశీలిస్తున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యపై అధికారులతో చర్చించి వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో భాగ్యనగర్ ఎలక్ట్రికల్ ఏఈ దయానంద్, ట్రాఫిక్ ఏఎస్ఐ ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ లైన్‌మన్ సుధాకర్, హార్టికల్చర్ విభాగం దాసు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి ప్రగతినగర్ వెళ్లే రహదారిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్‌పల్లిలో రేపు ఎంగిలిపూల బతుకమ్మ

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తొలి బతుకమ్మ (ఎంగిలిపూల బతుకమ్మ) కూకట్‌పల్లిలో అమావాస్యకు ఒక్కరోజు ముందుగానే ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోనే అతి పెద్ద పండగైన బతుకమ్మ, దసరా వేడుకలను కూకట్‌పల్లిలో వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని ఈ నెల 20న ఆంజనేయస్వామి దేవాలయం వద్ద, 29న సద్దుల బతుకమ్మ వేడుకలు రంగదాముని చెరువు వద్ద నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అక్టోబరు 2 సీతారామాలయంలో సాయంత్రం జమ్మిపూజ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజలకు తాగునీరు అందించండి

● పీర్జాదిగూడ కమిషనర్‌కు ఎమ్మెల్యే మల్లారెడ్డి వినతి

పీర్జాదిగూడ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పీర్జాదిగూడ ప్రజలకు దసరాలోపు తాగునీరు అందించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావును మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీమేయర్ జక్క వెంకట్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగరంలోని పలు కాలనీలలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై మాజీ కార్పొరేటర్లు, ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి గురువారం కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి కలిసి వినతి పత్రం అందజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని వారు అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతురి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, జిలాని పాషా, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, అమర్ పటేల్, బత్తుల కిరణ్ వివిధ కాలనీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చొరవతోనే క్రీడల అభివృద్ధి: ఉప్పల

ఉప్పల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి చొరవతోనే తెలంగాణలో క్రీడలు అభివృద్ధి చెందుతున్నాయని బ్యాడ్మింటన్ అసోసియేషన్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా శాఖ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్‌లో విక్రమ్ బ్యాడ్మింటన్ అకాడమీలో యోనెక్స్ సన్‌రైజ్ 4వ తెలంగాణ రాష్ట్ర మినీ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. బ్యాడ్మింటన్ క్రీడలో ఎంతో మంది క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి తెలంగాణకే కాకుండా దేశానికి ఎంతో పేరు ప్రతిష్ఠలు తెచ్చారన్నారు. ఈ నెల 21 వరకు సాగే ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ నాయకులు టి.రంగారావు, బాబు, ఆనంద్‌బాబు, విక్రాంత్‌కుమార్, సాయిరెడ్డి, శ్రీనివాసరావు, సూరి, ఆనంద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

షెడ్డును తొలగించండి

నిజాంపేట్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్ -1 రోడ్డులో గణేష్ విగ్రహం కోసం ఏర్పాటు చేసిన షెడ్డును తొలగించకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు చెబుతున్నారు. షెడ్డును తొలగించాలని బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని పలువురు వాపోతున్నారు. రాత్రి వేళల్లో ఈ మండపం వద్ద ఆకతాయిలు మద్యం సేవించి నానా హంగామా సృష్టిస్తున్నారని రాజీవ్‌గాంధీనగర్ -1 వాసులు ఆరోపిస్తున్నారు. బాచుపల్లి పోలీసులు స్పందించి, రోడ్డుపై అడ్డంగా ఉన్న షెడ్డును తొలగించాలని పలువురు కోరుతున్నారు.

ఫోన్ కొనివ్వడం లేదని.. కొడుకు అదృశ్యం



అదృశ్యమైన నిఖిల్ నాయక్

దుండిగల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు ఫోన్ కొనివ్వడం లేదని కొడుకు ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బౌరంపేట ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే రవీంద్రనాయక్ కొడుకు నిఖిల్ నాయక్ (15) పదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులను ఫోన్ కొనివ్వాలని చాలాసార్లు అడిగాడు. అయినా వారు కొనివ్వలేదు. దీంతో అలిగిన నిఖిల్ నాయక్ గురువరం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాలుని ఆచూకీ తెలిస్తే 8712581232, 8712663279 ఫోన్ నంబర్లకు తెలియజేయాలని దుండిగల్ పోలీసులు తెలిపారు.

దూలపల్లిలో వ్యక్తి దారుణ హత్య

● మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): భూ వివాదంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. దూలపల్లికి చెందిన దుర్గం శ్రీకాంత్‌గౌడ్(39), అయ్యప్ప దేవాలయం సమీపంలో నివాసం ఉంటున్న మహమ్మద్ అలీ, కొంపెల్లి శ్రీనివాస్‌నగర్‌లో ఉంటున్న ఆనంద్‌తోపాటు మరో ముగ్గురు భూ వివాదాల్లో కీలక పాత్ర పోషిస్తారని సమాచారం. గురువారం సాయంత్రం దూలపల్లిలోని స్టీల్‌సిటీలో శ్రీకాంత్‌గౌడ్, మహ్మద్‌అలీ, ఆనంద్ మధ్య గొడవ జరిగింది. పాతకక్షలతో ఒకరిపై ఒకరు రాడ్లతో దాడి చేసుకున్నారు. ఈ సంఘటనలో శ్రీకాంత్‌గౌడ్ అక్కడికక్కడే మృతి చెందగా.. అలీ తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శ్రీకాంత్‌గౌడ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు. కాగా, హత్యకు గల కారణాలు తెలియవలసి ఉంది.

పీజీ విద్యార్థి అదృశ్యం

హైదర్‌నగర్, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): పీజీ చదువుతున్న విద్యార్థి హాస్టల్ నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లోకేష్ జేఎన్‌టీయూలో పీజీ చదువుతూ హాస్టల్‌లో ఉంటూ స్థానికంగా ఉన్న హాస్టల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. కాగా తన సోదరుడికి వాట్సాప్ ద్వారా తాను ఆన్‌లైన్ బెట్టింగ్‌లో చాలా డబ్బులు కోల్పోయానని, చాలామందికి అప్పులు ఉన్నట్లు సందేశం పంపాడు. తాను జీవితాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాని, అందుకు ధైర్యం సరిపోవడం లేదని అందులో తెలిపాడు. దీంతో సోదరుడు ఫోన్ చేసినా లోకేష్ స్పందించక పోవడంతో జెఎన్‌టీయూలో విచారించగా ఈనెల 12న హాస్టల్‌నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. దీంతో కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కాలనీల్లో కార్పొరేటర్ పర్యటన

అల్వాల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీ, లక్ష్మీనగర్‌లో గురువారం కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి డీఈ ప్రశాంతి, హైడ్రా మాన్‌సూన్ టీమ్‌తో కలిసి పర్యటించారు. వర్షం కారణంగా రోడ్లపై నిలిచిన వరదనీటితో పాటు ఇసుక, చెత్తచెదారాన్ని మాన్‌సూన్ సిబ్బంది తొగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్లపై వరదనీరు నిలువ లేకుండా చూడాలని, చెత్తచెదారాన్ని వెంటనే తొలగించాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు.



శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

మల్లన్న దయతో అందరూ బాగుండాలి

● కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మల్లికార్జున స్వామి దయతో అందరూ బాగుండాలని ప్రార్థించినట్లు ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తెలిపారు. గురువారం తన అనుచరులతో కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామిని ఆయన దర్శించుకున్నారు. ప్రతి అమావాస్యకు ముందు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ చెప్పారు. ఆయన వెంట మోహన్‌శర్మ, యాదగిరి, మోహన్, మహేష్ తదితరులు ఉన్నారు.



పారిశుధ్య కార్మికులు, పార్టీ నాయకులతో కలిసి రోడ్డు శుభ్రం చేస్తున్న డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంశీరెడ్డి

వివేకానందనగర్‌లో స్వచ్ఛభారత్

హైదర్‌నగర్, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్‌లో గురువారం డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ వంశీరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, శానిటేషన్ సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, నాయకులు రాజు, వేణు, మనోజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి ప్రగతినగర్ వెళ్లే రహదారిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి: కార్పొరేటర్

హైదర్‌నగర్, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్ కాలనీ నుంచి ప్రగతినగర్ వెళ్లే ప్రధాన రోడ్ నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు, కాలనీ వాసులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన గురువారం ట్రాఫిక్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి కార్పొరేటర్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రగతినగర్ మెయిన్ రోడ్‌లో ఎలక్ట్రికల్ పోల్స్, ప్రైవేట్ ఇంటర్‌నెట్ పోల్స్, ఎండి పోయిన చెట్లతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి పరిశీలిస్తున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యపై అధికారులతో చర్చించి వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో భాగ్యనగర్ ఎలక్ట్రికల్ ఏఈ దయానంద్, ట్రాఫిక్ ఏఎస్ఐ ప్రభాకర్, జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్ లైన్‌మన్ సుధాకర్, హార్టికల్చర్ విభాగం దాసు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్‌చాంద్ పాషా

హ్యాపీ బర్త్ డే రంజిత్‌రెడ్డి

గచ్చిబౌలి, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్‌చాంద్ పాషా ఆయనను కలిశారు. రంజిత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

మల్లన్న దయతో అందరూ బాగుండాలి

- కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మల్లికార్జున స్వామి దయతో అందరూ బాగుండాలని ప్రార్థించినట్లు ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తెలిపారు. గురువారం తన అనుచరులతో కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామిని ఆయన దర్శించుకున్నారు. ప్రతి అమావాస్యకు ముందు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ చెప్పారు. ఆయన వెంట మోహన్‌శర్మ, యాదగిరి, మోహన్, మహేష్ ఉన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

బాలానగర్, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్‌లోని ద్వారకామయి జేపీఆర్ కాలనీలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్‌లో ఏమైనా సమస్యలుంటే తనకు సమాచారం అందించాలని కార్పొరేటర్ సూచించారు. త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లులు మాల్‌లో దాండియా సంబరాలు

కేపీహెచ్‌కాలనీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : లులు మాల్‌లో ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 20వ నుంచి అక్టోబరు 20వ తేదీ వరకు పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ, దాండియా పోటీలు నిర్వహిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్ తెలిపారు. అలాగే మాల్‌లో కనీసం రూ.2999 కొనుగోలు చేసిన కస్టమర్లకు ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకోవచ్చన్నారు. టొయోటా గ్లాంజా కార్లు, హార్లీ డేవిడ్ సన్ బైక్‌లు, రివర్ ఇండీ ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఐఫోన్ 14, స్మార్ట్ టీవీలు, లక్ష విలువైన స్వా డైమండ్ ఓచర్లు గెలుచుకోవచ్చన్నారు. మాల్‌లో జరిగే సంబరాలను వీక్షించేందుకు ఫ్రీ ఎంట్రీ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



వర్షం నీటితో నిండిన పోచమ్మ దేవాలయం



చందానగర్ జాతీయ రహదారిపై వర్షం నీరు



తారానగర్ రోడ్డులో నిలిచిన వరద నీరు



పీజేఆర్ ఎన్‌క్లేవ్‌లో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కుండపోత వర్షం

- అతలాకుతలమైన కాలనీలు
- ఇండ్లలోకి చేరిన వరదనీరు
- నీటిని తొలగించిన హైడ్రా సిబ్బంది
- వరదముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ

ఖైల్‌కాలనీ, గచ్చిబౌలి, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): చందానగర్, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో బుధవారం రాత్రి మూడు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రహదారులు చెరువులను తలపించే విధంగా మారాయి. ఇండ్లలోకి వర్షంనీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాజేందర్ రెడ్డినగర్‌లో రోడ్లపై వరదనీరు పారడంతో కాలనీ వాసులు అవస్థలు పడ్డారు. తారానగర్ పోచమ్మ దేవాలయం నుంచి చందానగర్ పీజేఆర్ స్టేడియం వైపు వెళ్లే రహదారిలో వర్షం నీరు అడుగులోతు నిల్వ ఉండడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తారానగర్ పోచమ్మ దేవాలయంలోకి వరదనీరు చేరింది. ఉదయం హైడ్రా సిబ్బంది మోటార్లతో తొలగించారు. తారానగర్‌లోని పలు ఇండ్లలోకి వర్షం నీరు రావడంతో విపత్తు నివారణ బృందాలు ఆ నీటిని తొలగించారు. ముంపుకు గురైన ప్రాంతాలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పరిశీలించారు. లింగంపల్లి హుడాట్రేడ్ సెంటర్, ప్రభుపాదలేఔట్, సుదర్శన్‌నగర్, గుల్‌మొహర్‌పార్కుకాలనీ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధికారులతో కలిసి పరిశీలించారు. భారీ వర్షానికి గుల్‌మొహర్ పార్కు కాలనీలోకి ఆల్‌ఇండ్ పరిశ్రమ నుంచి వచ్చిన వరదనీటికి పార్కు ప్రహరీ కూలిపోడంతో వరదనీరు కాలనీలోకి వచ్చి, ఇళ్లలోకి కూడా నీరు రావడంతో రాత్రంతా జాగారం చేశామని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. హుడా ట్రేడ్‌సెంటర్ లింగంపల్లి, సుదర్శన్‌నగర్‌లో రోడ్డుపై నిలిచిన వరదనీటిని అధికారులు మోటార్లతో తొలగించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ప్రజలందరు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని, వర్షం కురుస్తున్న సమయంలో అత్యవసరమయితే తప్ప బయటకు రావద్దన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైన తనకు గానీ అధికారుల దృష్టికి గానీ తీసుకురావాలన్నారు. దీంతో వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.



రాజేందర్‌రెడ్డినగర్ కాలనీలో వరద నీటిని పరిశీలిస్తున్న రఘునాథ్‌రెడ్డి



లింగంపల్లిలో వరదనీటి ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



గుల్‌మొహర్ పార్కు కాలనీలో రోడ్లపై పారుతున్న వరదనీరు



గంజాయి సరఫరా నిందితుడిని చూపుతున్న జీఆర్‌పీ పోలీసులు

రైల్వేస్టేషన్‌లో 16 కిలోల గంజాయి పట్టివేత

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : రైలులో గంజాయి సరఫరా చేస్తున్న నిందితుడిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గురువారం సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైల్వే డీఎస్‌పీ జావెద్ మాట్లాడుతూ, మహారాష్ట్రకు చెందిన అస్రుద్దీన్ టకారిద్దీన్‌ఖాన్(35) సులువుగా డబ్బు సంపాదించేందుకు గంజాయి సరుకును మహారాష్ట్రలోని పలు గ్రామాల్లో విక్రయించాలనుకున్నాడు. అతడు 16న భువనేశ్వర్‌లో 15.5 కిలోల గంజాయిని కొనుగోలు చేసి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి మంగళవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. రైల్వేస్టేషన్‌లో జీఆర్‌పీ, ఆర్పీఎఫ్ పోలీసుల తనిఖీలు చేస్తుండగా బోగీలో అనుమానాస్పదస్థితిలో కనిపించిన ఖాన్ వారు ప్రశ్నించి, బ్యాగ్‌ను తనిఖీ చేయగా బ్యాగ్‌లో రూ1.13 లక్షల విలువ చేసే 15.5 కిలోల గంజాయి కనిపించింది. పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

కలకలం సృష్టించిన చిన్నారి అదృశ్యం ఘటన

గంటలోపే ఆచూకీ కనిపెట్టిన తుకారాంగేట్ పోలీసులు

అడ్డగుట్ట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు ఆడుకుంటున్న మూడేళ్ల చిన్నారి అదృశ్యమైన ఘటన తుకారంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం కలకలం సృష్టించింది. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గంటలోపే చిన్నారి ఆచూకీ కనిపెట్టారు. దాంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య తెలిపిన వివరాలు ప్రకారం నేపాల్‌కు చెందిన కిషన్ నిర్మల్ దంపతులు నెల రోజుల క్రితం మారేడుపల్లిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేయడానికి వచ్చారు. వారికి ఇద్దరు కూతుళ్లు. కాగా మూడేళ్ల కూతురు ప్రిన్సీ గురువారం సాయంత్రం మూడు గంటల సమయంలో ఇంటి ముందు ఆడుకుంటూ కనిపించకుండా పోయింది. దాంతో కంగారుపడిన తల్లి అపార్ట్‌మెంట్ దిగి కిందికి వచ్చి కూతురుకోసం ఆరా తీసింది. ఎక్కడా కనిపించకపోవడంతో డయల్-100కు ఫోన్ చేసి తుకారాంగేట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిమిషాల్లోనే గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, తుకారాంగేట్ సీఐ శ్రీకాంత్ రెడ్డితో పాటు ఎస్సైలు కానిస్టేబుళ్లు శ్రీను, సాయి కుమార్, అశోక్, హరిబాబు వీరేష్, లచ్చిరాం, గణేష్, శివలు మూడు బృందాలుగా విడిపోయారు. దర్యాప్తు ప్రారంభించారు.

- ఏడుస్తుందని ఎత్తుకొని ఓదార్చిన వృద్ధురాలు

ఘటన స్థలానికి వచ్చిన పోలీసులు అపార్ట్‌మెంట్‌లో సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఎదురుగా ఉన్న అపార్టుమెంట్‌లో పనిచేస్తున్న వృద్ధురాలు.. బయట రోడ్డుమీద ఏడుస్తున్న చిన్నారిని గమనించింది. దాంతో ఆ వృద్ధురాలు చిన్నారిని ఎత్తుకుని పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ లో చిన్నారి తల్లిదండ్రుల గురించి వాచ్‌మెన్‌లను వాకబు చేసినా ఫలితం లేకపోయింది. ఇక లాభం లేదని ఏడుస్తున్న చిన్నారిని ఎత్తుకొని తాను పనిచేస్తున్న ఇంటికి తీసుకెళ్లి భోజనం తినిపించింది. ఈ లోగా సీసీ ఫుటేజీలో వృద్ధురాలి వివరాలు సెల్ నెంబరు సేకరించిన పోలీసులు వృద్ధురాలికి ఫోన్ చేయడంతో చిన్నారి తన వద్దే ఉందని చెప్పింది. వెంటనే అపార్ట్‌మెంట్‌కు తీసుకొచ్చి పోలీసులకు అప్పగించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఆ చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఏసీపీ సుబ్బయ్య టీమ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



మూడేళ్ల బాలికను రక్షించిన తుకారాంగేట్ పోలీసులు



మాట్లాడుతున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయండి

ఫతేనగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగ ఈ నెల 21న ప్రారంభమవుతుందని, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. గురువారం ఉదయం డివిజన్ పరిధి భగత్‌సింగ్ పార్కులో బీఆర్ఎస్ మహిళా నేతలతో సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు భిక్షపతి, జ్యోతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



స్వస్త్‌నారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేందర్

మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత

కూకట్‌పల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో స్వస్త్ నారి, స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దంత, గైనిక్ సేవలు అందిస్తున్నారని తెలిపారు.

మార్వాడీ హఠావోకు వ్యతిరేకం: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మార్వాడీ హఠావో నినాదానికి తాను వ్యతిరేకమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ ఆల్‌మైనస్ విల్లాలోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మనమంతా భారతీయులం. దేశంలోని ప్రజలందరూ ఏ రాష్ట్రంలోనైనా బతకవచ్చ'ని ఆయన అన్నారు. విదేశాల్లో భారతీయులు చాలా ఉంది ఉన్నారని, ఎన్నో ఉన్నత పదవులు నిర్వహిస్తున్న వారూ ఉన్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మినీ ఇండియా అని, వివిధ రాష్ట్రాలకు చెందిన వారంతా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారని అన్నారు. కులాలు, మతాల వారిగా విడిపోతే నష్టపోయేది దేశ ప్రజలేనని అన్నారు. అందరం కలిసి సమైక్యంగా ఉందామని పిలుపునిచ్చారు. విదేశాల్లో ఉన్న భారతీయులను ఆ దేశపు వారు వెళ్లగొడితే ఏంటి పరిస్థితి అని ఆయన ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ అన్నదమ్ముల్లా విడిపోయామని, ప్రస్తుతం రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని మైనంపల్లి అన్నారు.

గుడిలో కిరీటం కాజేసిన దొంగ దొరికిండు

అల్లాపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ తులసి నగర్ కనకదుర్గ పోచమ్మ సమేత అంజనేయ స్వామి ఆలయంలో గత వారం స్వామివారి వెండి కిరీటం, శఠగోపురాల చోరీ జరిగిన విషయం విదితమే. దొంగతనం చేసిన వ్యక్తిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అతని దగ్గర నుంచి రూ.50,000 విలువ గల ఆభరణాలు రికవర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఏసీపీ ఈ. రవికిరణ్ రెడ్డి చేసిన ఓ ప్రకటనలో అల్లాపూర్ పీఎస్ పరిధిలోని ఈ నెల 11న జరిగిన దొంగతనం తాలూకు దొంగను అదుపులోకి తీసుకున్నామని, ఆంధ్ర ప్రదేశ్ రాజమండ్రికి చెందిన పాత నేరస్తుడైన గంట వీరభద్ర రావు అలియాస్ భద్రంకు దొంగతనాలు చేసే అలవాటుందని, రాత్రి వేళల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఆలయాల్లోకి ప్రవేశించి తాళం పగులగొట్టి విలువైన వస్తువులు దొంగిలిస్తుంటాడని అధికారి తెలిపారు. ఆయా వస్తువులను విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తాడని, చివరి సారిగా రాజమండ్రిలో బైక్ దొంగతనం కేసులో జైలుకెళ్లి బెయిలుపై బయటకొచ్చినట్టు తెలిపారు. ముందు అనుకున్న విధంగా ఆగస్టులో అల్లాపూర్‌లోని బంధువుల ఇంటికొచ్చి, తులసి నగర్ గుడిలోకి ప్రవేశించి వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో తాళం పగులగొట్టాడని, ఆలయంలోని వెండి వస్తువులు అపహరించాడని ఏసీపీ తెలిపారు. వారం రోజుల్లో కేసును ఛేదించిన ఏసీపీ రవి కిరణ్, సీఐ వెంకట రెడ్డి, సిబ్బందికి పై అధికారులు అభినందనలు తెలిపారు.

పీజీ విద్యార్థి అదృశ్యం



లోకేష్

హైదర్‌నగర్, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): పీజీ చదువుతున్న విద్యార్థి హాస్టల్ నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీ స్స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లోకేష్ జేఎన్‌టీయూలో పీజీ చదువుతూ హాస్టల్‌లో ఉంటూ స్థానికంగా ఉన్న హాస్టల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. కాగా తన సోదరుడికి వాట్సాప్ ద్వారా తాను ఆన్‌లైన్ బెట్టింగ్‌లో చాలా డబ్బులు కోల్పోయానని, చాలామందికి అప్పు లు ఉన్నట్లు సందేశం పంపాడు. తాను జీవితాన్ని ముగించాలని నిర్ణయిం చుకున్నాని, అందుకు ధైర్యం సరిపోవడం లేదని అందులో తెలిపాడు. దీంతో సోదరుడు ఫోన్ చేసినా లోకేష్ స్పందించక పోవడంతో జెన్‌టీయూలో విచారించగా ఈనెల 12న హాస్టల్‌నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. దీంతో కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్: బండి రమేశ్



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్

బాలానగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఒక వరమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. గురువారం నియోజకవర్గానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన కార్యాలయంలో అందజేశారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్యం పొందాలని రమేశ్ సూచించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, నవాబ్, బాకీ, నర్సింగ్‌రావు, మధు, నయీమ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో రేపు ఎంగిలిపూల బతుకమ్మ

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తొలి బతుకమ్మ (ఎంగిలిపూల బతుకమ్మ) కూకట్‌పల్లిలో అమావాస్యకు ఒక్కరోజు ముందుగానే ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోనే అతి పెద్ద పండగైన బతుకమ్మ, దసరా వేడుకలను కూకట్‌పల్లిలో వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని ఈ నెల 20న ఆంజనేయస్వామి దేవాలయం వద్ద, 29న సద్దుల బతుకమ్మ వేడుకలు రంగదాముని చెరువు వద్ద నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అక్టోబరు 2 సీతారామాలయంలో సాయంత్రం జమ్మిపూజ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేయాలని ఆయన కోరారు.